
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం ।9। మే ।2025



సోమశిలలో 50.56 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారానికి 50.56 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 1310 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.1,00,000
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.9,075
3 శాతం జీఎస్టీతో	రూ.9,347
నవర (8 గ్రా)	రూ.74,776

వాతావరణం

గరిష్టం/కనిష్టం
39.2 /29.1

జిల్లాలో శుక్రవారం పొడి వాతావరణం ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 53 శాతంగా గురువారం నమోదైంది.

న్యూస్‌లీల్

లీజు ముగిసిన గనుల స్వాధీనానికి వినతి




ఆర్డీఓకు వినతిపత్రమిస్తున్న శిరీష

సైదాపురం: మండలంలో లీజు ముగిసిన గనులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర నృత్య అకాడమీ మాజీ చైర్‌పర్సన్ పొట్లేళ్ల శిరీషాయాదవ్ కోరారు. ఈ మేరకు నెల్లూరు ఆర్డీఓ అనూషకు వినతిపత్రాన్ని గురువారం అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. క్వార్ట్‌జ్ ఖనిజాన్ని మేజర్ మినరల్‌గా భారత గనుల మంత్రిత్వ శాఖ ప్రకటించిందన్నారు. ఈ క్రమంలో గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టం – 1957 మేరకు ఇక్కడ ఎలాంటి అక్రమ మైనింగ్ జరగకూడదని చెప్పారు. నెల్లూరు ఎంపీ తన అనుచరుడితో అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారని, ఈ క్రమంలో గనులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు.

రైతులకు పరిహారాన్ని పెంచాలి

ఆత్మకూరు: ఆత్మకూరు డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న నడికుడి – శ్రీకాళహస్తి రైల్వేలైన్‌కు సంబంధించిన భూసేకరణలో తమకు పరిహారాన్ని పెంచాలని రైతులు కోరారు. ఈ మేరకు ఆత్మకూరు ఆర్డీఓ పావనికి వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. మండలంలోని అప్పారావుపాళెం, మురగళ్ల మీదుగా రైల్వేలైన్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో భూసేకరణ కోసం రైతులతో ఆర్డీఓ, రైల్వే అధికారులు ఇటీవల సమావేశమయ్యారు. అప్పారావుపాళెంలో 48 ఎకరాలను సేకరించనుండగా, ఎకరాకు రూ.7.6 లక్షల నుంచి రూ.తొమ్మిది లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అయితే మార్కెట్ విలువ ఎకరా రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉందని, ఈ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెంచాలని కోరారు. మరోవైపు రైల్వేలైన్ నిర్మాణానికి 8.5 మీటర్ల ఎత్తుగా కట్ట పోసి నిర్మించనున్నారని, దీంతో పెన్నాకు వరదలొచ్చిన సమయంలో అప్పారావుపాళెం, కొత్తపాళెం, బట్టేపాడు, నల్లపరెడ్డిపల్లి, మురగళ్ల గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి



మాట్లాడుతున్న కార్తీక్

నెల్లూరు రూరల్: రెవెన్యూ సేవలను ప్రజలకు అందించే క్రమంలో జవాబుదారీతనంగా ఉండాలని జేసీ కార్తీక్ సూచించారు. రీసర్వే డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్నుల వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర అంశాలపై నెల్లూరు డివిజన్ తహసీల్దార్లతో తిక్కన ప్రాంగణంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా రీసర్వేను పూర్తి చేయాలని కోరారు. రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా ముందుగా రెవెన్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితాను రూపొందించాలని సూచించారు. రైతుల నుంచి నీటి తీరువా పన్నులను వసూలు చేయాలని కోరారు. డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, ఆర్డీఓ అనూష, సర్వే ఏడీ నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (టౌన్): ఉపాధ్యాయులకు వచ్చే నెల ఐదు నుంచి 11 వరకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాల్లో రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్లుగా పనిచేసేందుకు అనుభవజ్ఞులైన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డీఈఓ బాలాజీరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను amonellore2819@gmail.com లేదా వాట్సాప్ నంబర్ 9441700940కు పంపాలని సూచించారు.


పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్

నెల్లూరు (పొగతోట): వింజమూరు పంచాయతీ సెక్రటరీ శివకుమార్‌ను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్ సెక్రటరీ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. కోవూరు గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేసే సమయంలో రూ.1,16,66,878 మేర నిధుల దుర్వినియోగంతో పాటు ఇతర అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని రుజువు కావడంతో సస్పెన్షన్ వేటేశారు.

- ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో సోదాలు
- ఎలాంటి సమాచారమివ్వకుండానే దాష్టీకం
- పరాకాష్టకు కూటమి ప్రభుత్వ వేధింపులు
- భగ్గుమన్న మేధావులు, విద్యావేత్తలు, జర్నలిస్టులు

ప్రజాస్వామ్యమా.. పోలీస్ రాజ్యమా..?

సాక్షిపై అక్కసు



కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు పరాకాష్టకు చేరాయి. పాలనలో వైఫల్యం.. సంక్షేమ పథకాల అమల్లో నిర్లిప్తత.. వెరసి ప్రజల్లో వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఈ అంశాలను ప్రశ్నిస్తున్న గొంతుకలపై ఉక్కుపాదం మోపుతోంది. పత్రిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తూ.. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వికటాట్టహాసం చేస్తోంది. సర్కార్ వైఫల్యాలపై నిరంతరం కథనాలను ప్రచురిస్తున్న సాక్షిపై నిరంకుశ వైఖరికి తెరలేపింది. ఇందులో భాగంగా పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డిపై తన అక్కసును ప్రదర్శించింది. సోదాల పేరుతో విజయవాడలోని ఆయన ఇంటికి పోలీసులను గురువారం పంపి కుటుంబసభ్యులను ఇబ్బంది పెట్టి పైశాచికానందాన్ని పొందింది. ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా చోటుచేసుకున్న ఈ పరిణామాలపై మేధావులు, విద్యావేత్తలు, పాత్రికేయులు భగ్గుమంటున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో పరిస్థితులు ఏ విధంగా ఉండబోతున్నాయోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. – సాక్షి నెట్‌వర్క్

కలెక్టరేట్ ఎదుట నిరసన

నెల్లూరు రూరల్: జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ.. అక్రమ కేసులు బనాయించి భయాందోళనలకు గురిచేస్తోందని పాత్రికేయులు ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎలాంటి నోటీసులివ్వకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు దౌర్జన్యంగా సోదాలు నిర్వహించడం దారుణమంటూ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్ట్ ఐక్యవేదిక నేతలు నల్ల రిబ్బన్లతో గురువారం నిరసన తెలిపారు. అనంతరం డీఆర్వో ఉదయభాస్కర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జర్నలిస్టుల గొంతు నొక్కేందుకే ఇలాంటి పోకడలకు తెర లేపారని మండిపడ్డారు. చట్టాన్ని అతిక్రమించి పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. హజరత్తయ్య, కృష్ణారెడ్డి, సాంబశివరావు, హరి, సింగ్, యోగానందరెడ్డి, శ్రీనివాసులు, కమల్, విజయకృష్ణ, మాల్యాద్రి, వెంకట్రావు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతిపత్రమిస్తున్న జర్నలిస్టులు

పత్రిక స్వేచ్ఛను హరించడం దారుణం

ఆత్మకూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పత్రిక స్వేచ్ఛకు తీవ్ర విఘాతం కలుగుతోందని జర్నలిస్టులు ఆరోపించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు జరపడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజేతో పాటు పలు జర్నలిస్ట్ సంఘాల నేతలు, విలేకరులు నల్లరిబ్బన్లను ధరించి ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ పావనికి వినతిపత్రాన్ని అందజేశారు. మస్తాన్‌రెడ్డి, చాంద్‌బాషా, టీవీఎస్ మూర్తి, కరీమ్, హరిబాబు, రవికుమార్, రమణారెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, మున్నా తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేత



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు పునరావృతం

- హామీలు నెరవేర్చకుండా అరాచకాలు
- ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు (పొగతోట): ఎమర్జెన్సీ రోజులు ప్రస్తుత కూటమి పాలనలో రాష్ట్రంలో కనిపిస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అరాచకాలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని, వీటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు జరిపారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు అండగా నిలవాల్సిన సమయంలో పత్రిక సంపాదకులపై కేసులు పెట్టడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్‌ను కొనుగోలు చేస్తే తప్పన్న కూటమి నేతలు ఇప్పుడు అంతకంటే అధిక ధరకు కొనుగోలు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని మండిపడ్డారు. కుంభకోణాలతో కూటమి ప్రభుత్వం తల మునకలైందని విమర్శించారు. ఐపీఎస్ ఆంజనేయులును ఓ చిన్న కేసులో నెల రోజులుగా జైల్లో ఉంచడం దారుణమన్నారు. సీనియర్ ఐఏఎస్‌లు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిపై కేసులు పెట్టడం దారుణమని తెలిపారు. కూటమి నేతలను నిలదీసే రోజు త్వరలోనే రానుందని స్పష్టం చేశారు.

యథేచ్ఛగా గ్రావెల్.. ట్రావెల్

కందుకూరు నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా చెలరేగిపోతోంది. అక్రమార్జనే ధ్యేయంగా సాగునీటి చెరువులను గుల్ల చేస్తున్నారు. అధికార పార్టీ అండదండలు, అధికారుల ఉదాసీనతతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. భారీ యంత్రాలతో మట్టిని తవ్వి వందల ట్రిప్పుల్లో తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా సాగుతున్న ఈ వ్యవహారంతో ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులు భారీ గుంతలతో దర్శనమిస్తున్నాయి.

ఇరిగేషన్ చెరువులే లక్ష్యంగా భారీ దోపిడీ

- గుల్ల చేస్తున్న వైనం
- ప్రైవేట్ వెంచర్లు, రోడ్ల నిర్మాణం పేరిట తవ్వకాలు
- కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు



లింగసముద్రం మండలం మాలకొండరాయునిపాళెం చెరువులో తవ్వకాలు


కందుకూరు: ఇరిగేషన్ చెరువుల్లో మట్టిని కొల్లగొట్టడంలో అధికార పార్టీ నేతలు తలమునకలై ఉన్నారు. వలేటివారిపాళెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని పలు చెరువుల్లో భారీగా తవ్వకాలను చేపట్టారు. రెండు, మూడు నెలలుగా యథేచ్ఛగా సాగుతున్నా, ఆ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వలేటివారిపాళెం మండలంలోని నూతన జాతీయ రహదారి పక్కన ఉన్న కేజీబీవీ స్కూల్ సమీపంలో ప్రైవేట్ వ్యక్తులు ఇటీవల దాదాపు మూడెకరాల్లో వేసిన వెంచర్‌కు రామన్న చెరువు నుంచి రెండు వేల ట్రిప్పుల మట్టిని తోలారు. ఈ విషయం ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిసినా, పట్టించుకున్న దాఖలాల్లేవు. పూర్తిగా తోలాక అడ్డుకున్నామనే రీతిలో షో చేశారు.

దౌర్జన్యంగా..

వలేటివారిపాళెం మండలంలో పెత్తనం చేసి ఓ యువ నేత లింగసముద్రం మండలంలోని మాలకొండరాయునిపాళెం చెరువు నుంచి భారీ ఎత్తున మట్టి తవ్వకాలు చేపట్టి రోడ్డు నిర్మాణానికి తరలించారు. వాస్తవానికి ఇక్కడ మట్టి తోలేందుకు ఎలాంటి అనుమతుల్లేవు. అయినా దౌర్జన్యంగా తమ పనిని కానిచ్చారు. ఫలితంగా చెరువు పూర్తిగా గుంతలమయమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెదపవని చెరువు నుంచి గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నేతలు పెద్ద ఎత్తున తవ్వి విక్రయించారు.

మోచర్ల చెరువు గుల్ల

గుడ్లూరు మండలంలోని మోచర్ల చెరువు నుంచి ఓ పెట్రోల్ బంక్ యజమానులు 1650 క్యూబిక్ మీటర్ల పరిధిలో తవ్వకాలు జరిపారు. ఇరిగేషన్ శాఖ నుంచి వీరికి ఎలాంటి అనుమతి లేదు. మండలంలోని పెద్ద చెరువుల నుంచి మూడు రోజులుగా ఓ ప్రైవేట్ వ్యక్తి భారీ ఎత్తున గుడ్లూరుకు తరలించి



బక్కచిక్కిన వలేటివారిపాళెం మండలంలోని రామన్న చెరువు

విక్రయిస్తున్నారు. ఇళ్ల లెవలింగ్‌కు రావూరు చెరువులో పెద్ద గుంతలు చేసి తవ్వకాలు జరిపారు.

వెంచర్లకు తరలింపు

ఉలవపాడు మండలంలోని రాజుపాళెం చెరువు నుంచి జాతీయ రహదారి పక్కన వేసిన ఓ వెంచర్‌కు భారీ ఎత్తున తరలించారు. భీమవరం చెరువు నుంచి దాదాపు 300 ట్రిప్పుల్లో వీటిని పంపారు. కందుకూరు మండలంలోని ఓగూరు వద్ద గణేష్‌కుంట నుంచి పొలాలకు మేరవ తోలే పేరుతో 500 ట్రిప్పుల మట్టిని ప్రైవేట్ వ్యక్తులు ఇటీవల తరలించారు.

గ్రామస్తుల ధర్నా

మట్టి తవ్వకాలను అడ్డుకోవాలంటూ ముస్సిపాల్టీ పరిధిలోని వెంకటాద్రిపాళెం వాసులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను చేపట్టారంటే నియోజకవర్గంలో దందా ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భారీ ఎత్తున గుంతలు చేసి మట్టిని తవ్వి విక్రయిస్తున్నారు. దీంతో సమీపంలోనే ఉన్న తమ పొలాలకు దారుల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వీరి ధర్నాను సవాల్‌గా తీసుకున్న మాఫియా అదే రోజు రాత్రి పెద్ద ఎత్తున యంత్రాలను ఏర్పాటు చేసి మట్టి తవ్వకాలు చేపట్టడం గమనార్హం.

భద్రతకు ముప్పు

మట్టి తవ్వకాలతో చెరువుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. భారీ యంత్రాలను మాఫియా ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా తవ్వకాలు సాగిస్తున్నారు. పలు చెరువుల్లో కట్ట వెంటా ఇదే వ్యవహారం సాగుతోంది. చెరువు కట్టలు బలహీనమై వర్షాలు కురిసి నిండితే తెగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కీలకాధికారి పాత్ర

ఇరిగేషన్ చెరువుల్లో సాగుతున్న మట్టి మాఫియా వెనుక ఆ శాఖలో పనిచేస్తున్న ఓ కీలకాధికారి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవహారాన్ని వెనుక నుంచి నడిపిస్తూ.. ప్రతిఫలంగా భారీ ఎత్తున ముడుపులు పొందుతున్నారని ఆ శాఖ సిబ్బందే చర్చించుకుంటున్నారు. రామాయపట్నం వద్ద నిర్మిస్తున్న పునరావాస కాలనీకి మేరవ తోలేందుకు అవసరమైన మట్టిని సమీపంలోని చెరువుల్లో తవ్వుకునేందుకు సదరు అధికారి అనధికారికంగా ఇచ్చిన పర్మిషన్‌కు గానూ సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి దాదాపు రూ.80 వేలు ముట్టాయని సమాచారం. వెంచర్లు, పెట్రోల్ బంకులకు తరలించిన మట్టికి లక్షల్లో ముడుపులు అందాయనే చర్చ లేకపోలేదు.

భూ ఆక్రమణ.. సమష్టిగా అడ్డగింత

- తెలుగురాయపురంలో 130 ఎకరాల కబ్జాకు తెలుగు తమ్ముళ్ల యత్నం
- ఆందోళనకు దిగిన స్థానికులు
- చివరికి హెచ్చరిక బోర్డు ఏర్పాటు


సాక్షి ప్రతినిధి, నెల్లూరు: తెలుగు తమ్ముళ్ల భూ ఆక్రమణ యత్నాన్ని గ్రామస్తులు సమష్టిగా అడ్డుకున్నారు. వాస్తవానికి కలువాయి మండలం తెలుగురాయపురంలో 130 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు వీరు ముమ్మర యత్నాలు చేశారు. ఈ క్రమంలో 'బాబోయ్.. భూచోళ్లు' శీర్షికన సాక్షిలో కథనం గత నెల్లో ప్రచురితమైంది. దీన్ని చూసిన గ్రామస్తులు తమ భూములను రక్షించుకునేందుకు ఏకమయ్యారు.

కుటిల యత్నానికి బ్రేకులు


భూములను చదును చేసేందుకు గానూ యంత్రాలను కూటమి నేతలు రెండు రోజుల నుంచి రంగంలోకి దింపారు. దీంతో వీటిని గ్రామస్తులు అడ్డుకొని ఆందోళనకు దిగారు. సమస్యను మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు వచ్చారు. ఫలితంగా టీడీపీ నేతల యత్నాలకు స్థానికులు బ్రేకులేశారు. చదును చేస్తున్న వాహనాలను అధికారులు సీజ్ చేసి, భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

జరిగిందిదీ..

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక భూములు, ఇసుక, గ్రావెల్ మాఫియాలు అధికమయ్యాయి. ఖాళీగా భూములు కనిపిస్తే ఆక్రమించేందుకు యత్నాలు ముమ్మరమయ్యాయి. ఈ కోవలోనే తెలుగురాయపురంలో 130 ఎకరాల ప్రభుత్వ భూములను కాజేసేందుకు తెలుగు తమ్ముళ్లు, మరికొందరు తమ యత్నాలను ముమ్మరం చేశారు. విషయం పత్రికల్లో రావడంతో కంగుతిన్న వారు కొద్ది రోజులు మిన్నకుండిపోయారు. తదనంతరం ఎవరూ స్పందించడంలేదనే ఉద్దేశంతో ఆక్రమించేందుకు చదును చేయడాన్ని షురూ చేశారు. గమనించిన ప్రజలు తిరగబడ్డారు.



భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు



వాహనాలను అడ్డుకున్న ప్రజలు

మాయాజాలం

గ్రామంలోని సర్వే నంబర్ 585 / 2, 586 / 1, 590 / 3, 593 / 1, 576, 577, 578 తదితర సర్వే నంబర్లలో 130 ఎకరాలున్నాయి. 2013లో ఇతర జిల్లాలు, పక్క మండలాలకు చెందిన వారికి పట్టాలను మంజూరు చేశారు. దీనికి సంబంధించి ప్రస్తుతం 187 / 5, 565 / 3, 597 / 2, 597 / 1 సర్వే నంబర్లలో 14 ఎకరాలను ఫ్రీ హోల్డ్‌లో పెట్టారు. మిగిలిన వాటి పట్టా పేర్ల మార్పునకు రంగం సిద్ధం చేశారు. 597 / 1లో సిద్ధిరాజుకు 2.67 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. 592 / 3లో అదే పేరుతో 2.3 ఎకరాలు డీ పట్టాగా ఉంది. ఇక్కడే రెవెన్యూ అధికారుల మాయాజాలం అర్థమవుతోంది. మరోవైపు ఫిబ్రవరి, 2014లో వెంకటసుబ్బరాజుతో పాటు 25 మంది లబ్ధిదారులు తమకు భూములు చూపించలేదంటూ కోర్టును ఆశ్రయించారు. గ్రామంలో పేద బడుగు, బలహీనవర్గాలకు చెందిన అనేక మంది ఉండగా, భూములను పక్క జిల్లాలు, వేరే మండలాలకు చెందిన వారికి కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

గద్దల్లా వాలి..

తెలుగురాయపురం సమీపంలో నేషనల్ హైవే వస్తుందనే సమాచారంతో వీటిపై టీడీపీ నేతల కన్నుపడింది. ఎకరా దాదాపు రూ.15 లక్షలకుపైగా ఉందని సమాచారం. ఈ తరుణంలో సుమారు రూ.20 కోట్లు విలువజేసే భూమిని కాజేసేందుకు పచ్చ నేతలు తమ యత్నాలను ముమ్మరం చేస్తున్నారు. వీరి చేష్టలకు రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు. కోర్టులో వివాదం ఉన్నా, పట్టాలు మార్పు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఆక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపడతాం. తెలుగురాయపురంలో 130 ఎకరాలను పరిరక్షించేలా చూస్తాం. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశాం. భూముల్లోకి ఎవరు దిగినా కేసులు నమోదు చేస్తాం.

– శ్యామ్‌సుందర్, తహసీల్దార్, కలువాయి

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్ | నాయుడుపేట బ్రాంచ్

ఓఆర్ఆర్ కాంప్లెక్స్, పాత జియన్‌టి రోడ్డు, నాయుడుపేట - 524126. ఫోన్ : 99082 85130

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, నాయుడుపేట** బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా/లాంఛనముగా (ఏది వర్తించునో అది) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.26.05.2025** న ఆస్తులను విక్రయించేందుకు **ఇండియన్ బ్యాంక్, నాయుడుపేట** బ్రాంచ్ వారిచే నిర్ణయించటమైనది.

1) **ఋణగ్రహీతలు / హామీదారులు : 1. బి.తేజస్విని భర్త : చంద్ర శేఖర్ రెడ్డి, (తనఖాదారు)**, ఫ్లాట్ నం 401, బృందావనం రెసిడెన్సీ, భరత్ పెట్రోల్ బంక్ దగ్గర, 4వ మైలు, మైపాడు రోడ్, నవలాకుల తోట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524002
2. బి.చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి : చిన్నప్ప, ఫ్లాట్ నం.401, బృందావనం రెసిడెన్సీ, భరత్ పెట్రోల్ బంక్ దగ్గర, 4వ మైలు, మైపాడు రోడ్, నవలాకుల తోట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524002
బకాయి మొత్తం: తేది.04-05-2025 నాటికి : రూ.18,02,956/- + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : షెడ్యూలు-ఎ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్ పేట సబ్ రిజిస్ట్రేషన్ (గతంలో అల్లిపురం గ్రామపంచాయతీ ఏరియా), ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ (ఆంధ్రప్రదేశ్ చట్టం నం.25 ఆఫ్ 1994) పరిధిలోని అల్లిపురం గ్రామంలోని సర్వే నెం.103 లో భూమి ఎకరా 10.46 సెంట్ల భూమిని ఇంటి ప్లాట్లుగా మార్చడం ద్వారా డి.టి.పి. హైదరాబాద్ వారి ఎల్.పి.నెం.107/2015 ప్రకారం బృందావనం గార్డెన్స్ పేరుతో ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్‌లో, ప్లాట్ సంఖ్య 104 నందు 58.145 అంకణాలు, ప్లాట్ నంబర్ 105 నందు 40 అంకణాలు, మొత్తం విస్తీర్ణం 138.145 అంకణములు లేదా 1105.16 చదరపు గజాలు ఖాళీ స్థలం కలదు.
హద్దులు: తూర్పు: ప్లాట్ నెం-107 డైమెన్షన్ డైరెక్షన్ 133'-09", **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, డైమెన్షన్ డైరెక్షన్ 72'-0", **పడమర:** 40 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, డైమెన్షన్ డైరెక్షన్ 142'-06", **ఉత్తరం:** సర్వే నెం- 150 లో లేఅవుట్ ప్లాట్లు, డైమెన్షన్ డైరెక్షన్ 72'-07".
అల్లిపురం గ్రామం నందు సర్వే నెం-103 లో 138.145 అంకణాలు లేదా 1105.16 చదరపు గజాల భూమిలో 3.425 అంకణాలు లేదా 27.4 చదరపు గజాల అవిభాజ్యపు విస్తీర్ణం గా గల ప్లాట్ నెం-104, 105 మరియు 106 లలోని ఖాళీ స్థలం ఈ పైన తెలిపిన హద్దులలో అన్ని ఈజుమెంటరీ హక్కులతో కలదు.
షెడ్యూలు-బి : 'బృందావనం రెసిడెన్సీ'లో నాల్గవ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం-401 (కామన్ ఏరియాలతో సహా) 1040 చదరపు అడుగుల విస్తీర్ణంతో కలదు, మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 70 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్ పార్కింగ్ సౌకర్యం కలదు.
హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై
రిజర్వు ధర : రూ.20,78,000/- ధరావతు : రూ.2,08,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.20,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6694853783

2) **ఋణగ్రహీత : M/s S Homes,** డి.నెం. 8-3-167, మహాదేవ నగర్, వనంతోపు, సూళ్ళూరుపేట, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా
బకాయి మొత్తం: తేది.04-05-2025 నాటికి : రూ.4,43,14,490/- + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (ప్రస్తుతం తిరుపతి), గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రేషన్, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, వనంతోపు వీధి ఏరియా, డి.నెం.4-199 యొక్క పడమర వైపున, పట్టా నెం.159, సర్వే నెం.5/2 మరియు 20 లో ఇంటి స్థలం విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు లేదా 593 అంకణములు లేదా 4749.11 చ॥గ॥లులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ **1) శ్రీ కందగడ్డల నాగేశ్వర రావు మరియు 2) శ్రీ కందగడ్డల కోటేశ్వర రావు (మరణించినారు)** వారి పేరున కలదు.
1వ అంతస్తు, : ఫ్లాట్ నెం. 1,2,3,4,5,6,8,9,10 , 2వ అంతస్తు : ఫ్లాట్ నెం.1,2,3,8,9, 3వ అంతస్తు : ఫ్లాట్ నెం.4,5,7,8,10, **మొత్తం 19 ఫ్లాట్లు** సూళ్ళూరుపేట మున్సిపాలిటీ వారి తనఖాలో ఉన్న 4వ అంతస్తులోని ఫ్లాట్స్ నెం.1, 2, 3, 4. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** నెర్రి కాలువ, **దక్షిణం:** కె కృష్ణారావు స్థలం & ఇల్లు, **ఉత్తరం:** పరమేశ్వరి నగర్ లేఅవుట్ కాంపౌండ్ వాల్.
రిజర్వు ధర : రూ.2,16,00,000/- ధరావతు : రూ.21,60,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6609853570A

ఆస్తి పై ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 26-05-2025 ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd** వారి వెబ్ సైట్ **https://baanknet.com** ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : **82912 20220** కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు **EMD** స్టేటస్ కొరకు **support.BAANKNET@psballiance.com** కు **E-Mail** చెయ్యగలరు.
అస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-**82912 20220** ను సంప్రదించండి.
https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ **ID** నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

సంప్రదించవలసిన వ్యక్తి : పేరు మరియు మొబైల్ నెం. : అధీకృత అధికారి / బ్రాంచ్ మేనేజర్ - యస్.నాగ కిషోర్, మొబైల్ నెం. : 99082 85130

తేది: 06.05.2025, ప్రదేశం : నాయుడుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెనెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎమ్. వీరభద్రరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 77022 76699
ఆస్తి తనిఖీ కొరకు : 92912 32223

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్నారు. [illegible] (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన [illegible]

ఋణగ్రహీత: శ్రీ పత్రి వెంకట కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య, ఫ్లాట్ నెం.103, 1వ ఫ్లోర్, [illegible] అపార్ట్‌మెంట్స్, నెల్లూరు. **వేరొక చిరునామా: శ్రీ పత్రి వెంకట కుమార్,** తండ్రి: వెంకట సుబ్బయ్య, డోర్ నెం. 19/427, కాపాటి వీధి, [illegible], నెల్లూరు - 524001. ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది: 09-08-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.09-08-2024 నాటికి రూ.42,64,649/- + వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి. (పైనైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తి వివరములు :
ఎ-షెడ్యూలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, నెల్లూరు బిట్-1, కొత్తూరు పంచాయితీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, [illegible] సర్వే నెం.51/బి లోని ఎ.1.35 సెంట్లు మాగాణి భూమి, సర్వే నెం.52 లోని ఎ.1.76 సెంట్లు, సర్వే నెం.54 లోని ఎ.3.06 సెంట్లు, [illegible] ... మొత్తం విస్తీర్ణం ఎ.10.84 సెంట్లు భూమి లే అవుట్ నెల్లూరు బిట్-1 పంచాయితీ [illegible] తేది.30.07.1971 ప్రకారం [illegible] ... సర్వే నెం.54 లోని ఫ్లాట్ నెం.03,04,05,06,07 మరియు 08 ఫ్లాట్లు మొత్తం 216.66 అంకణములు లేదా 1773.28 చ॥గజాల ఖాళీ స్థలం. **హద్దులు : తూర్పు :** 25 అడుగుల వెడల్పు లే అవుట్ రోడ్డు. కొలతలు 130'-00", **దక్షిణం :** కొమారు [illegible] మరియు ఇతరుల స్థలం. కొలతలు 120'-00", **పడమర:** [illegible], **ఉత్తరం :** 33 అడుగుల వెడల్పు లే అవుట్ రోడ్డు, కొలతలు 120'-00".
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 216.66 అంకణములు లేదా 1773.28 చ॥గజాల స్థలం, దీనిలో 6.77 అంకణములు లేదా 54.16 చ॥గజాల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.
బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ షెడ్యూలు భూమి, అందు గల [illegible] అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు నందు కామన్ ఏరియాలతో కలిపి 1500 చ॥అడుగుల విస్తీర్ణంతో, ఉమ్మడి సదుపాయాలు మరియు ఉమ్మడి ఏమెనిటీస్, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 96 చ॥అడుగుల కార్ పార్కింగ్ ఏరియా తో వాటితో గల ఫ్లాట్ నెం.103. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** [illegible]
(డాక్యుమెంట్ నెం.6470/2020, తేది.19.09.2020 ప్రకారం పత్రి వెంకట కుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు).

రిజర్వు ధర : రూ.55,38,000/-	ధరావతు : రూ.5,53,800/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 18-06-2025	సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు	

అస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:09-05-2025 నుండి 17-06-2025 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఆయింట్, వేలం యొక్క వివరములు [illegible] సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : [illegible]
ఆదాయపు పన్ను చట్టంలోని **సెక్షన్ 194-1A** యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 08-05-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచి, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4జి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది **26.05.2025**న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేవి స్థిరాస్తుల వివరములు. SA 140/2019 - DRT, విశాఖపట్నం. ఈ తేది వరకు ఎటువంటి స్టే లేదు. ఒరిజినల్ టైటిల్ డీడ్ సిటీ కోర్టు, విజయవాడలో ఉన్నది.

ఇ-వేలం తేది & సమయం: 26.05.2025, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)	ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 26.05.2025, సా॥ గం॥ 4.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 26.05.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి) & బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	పద్మావుట్ల బ్రాంచ్, నెల్లూరు M/s శాంతి కలర్ ల్యాబొరేటరీస్, ప్రొప్రయిటర్: శంకర్‌లాల్ జైన్ మరియు హామీదారులు: శ్రీ శాంతిలాల్ సేమ్మల్ జి, శ్రీమతి సంత్రిభాయి, శ్రీ కమలేష్ కుమార్, బకాయి మొత్తం: రూ. 7097.79 లక్షలు. మరియు M/s శాంతిలాల్ అండ్ సన్స్ జ్యూయలర్స్, ప్రొప్రయిటర్: శాంతిలాల్ సేమ్మల్ జి మరియు హామీదారులు: శ్రీ సంత్రిభాయి, శ్రీ కమలేష్ కుమార్, శ్రీ శంకర్‌లాల్ శాంతిలాల్, బకాయి మొత్తం: రూ. 6109.68 లక్షలు.	ఆస్తి నెం.1: (భౌతిక స్వాధీనంలో ఉంది): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-II, [illegible] వీధి, డాక్యుమెంట్ నెం.6032/2005 తేది 11.06.2006 & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.14068/2005 తేది 03.10.2005 ప్రకారం 11 శ్రీమతి సంత్రిభాయి, భర్త: శాంతిలాల్ జైన్, 21 శ్రీ శంకర్‌లాల్ జైన్, తండ్రి: శాంతిలాల్ జైన్, 31 శ్రీ కమలేష్ కుమార్, తండ్రి: శాంతిలాల్ జైన్ పేరున గల 65 అంకణములు లేదా 520 చ॥గ॥ (డాక్యుమెంట్ ప్రకారం), [illegible] 62.53 అంకణములు లేదా 500.24 చ॥గ॥ విస్తీర్ణంలోని డి.నెం.23-2-16 ([illegible]), పాత మున్సిపల్ డి.నెం.16/434-A, (పాత డి.నెం.1478), క్రొత్త వార్డు నెం.23, క్రొత్త [illegible] నెం.973, అసెస్‌మెంట్ నెం.31492 కలిగిన ఆర్.సి.సి. బిల్డింగ్. సేల్ డీడ్ / MODTD / సర్ఫేసి చట్టం క్రింద ముందుగ జారీచేసిన నోటీసుల ప్రకారం విస్తీర్ణం: 65 అంకణములు లేదా 520 చ॥గ॥ లేదా 434.85 చ॥మీ॥ స్థలం మరియు అందులోని నాలుగు అంతస్తుల బిల్డింగ్, డోర్ నెం.973, ప్రతి అంతస్తు అరసున 2500 చ॥అ॥, మొత్తం నాలుగు అంతస్తుల విస్తీర్ణం 10000 చ॥అ॥ ఆస్తి ఈజ్‌మెంటరీ హక్కులు, వగైరా. వాస్తవంగా విస్తీర్ణం: 62.53 అంకణములు లేదా 500.24 చ॥గ॥ స్థలంతో అందులోని డోర్ నెం. 973 క్రింది అంతస్తు నుండి మూడవ అంతస్తు వరకు ప్లింత్‌ఏరియా 2262.98 చ॥అ॥ మరియు నాల్గవ అంతస్తు ప్లింత్ ఏరియా 809.90 చ॥అ॥, కలిపి మొత్తం విస్తీర్ణం 9981.62 చ॥అ॥ ఆస్తి, ఈజ్‌మెంటరీ హక్కులు, వగైరా. హద్దులు డీడ్ ప్రకారం. మొదటి అమ్మకం నోటీసు జారీచేసిన నాటి నాటికి ఆస్తి పన్ను బకాయి: రూ.6,81,275/-.	రూ. 720.00 లక్షలు	రూ. 72.00 లక్షలు
2	పద్మావుట్ల బ్రాంచ్, నెల్లూరు M/s శాంతిలాల్ అండ్ సన్స్ జ్యూయలర్స్, ప్రొప్రయిటర్: శాంతిలాల్ సేమ్మల్ జి మరియు హామీదారులు: శ్రీ సంత్రిభాయి, శ్రీ కమలేష్ కుమార్, శ్రీ శంకర్‌లాల్ శాంతిలాల్. బకాయి మొత్తం: రూ. 6109.68 లక్షలు.	ఆస్తి నెం.2: (భౌతిక స్వాధీనంలో ఉంది): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వార్డు నెం.24, సర్వే నెం.1676/845, సిటీ CAS No.464 b/w VRC సెంటర్ నుండి [illegible], పాత [illegible] ఏరియా, [illegible] డి.నం.983, ప్రస్తుత డి.నం.985, డాక్యుమెంట్‌నెం. 3822/2014 తేది 15.03.2014 ప్రకారం శ్రీ శాంతిలాల్ సేమ్మల్, తండ్రి: సేమ్మల్ పేరున గల 130.30 చ॥గ॥ అవిభాజ్యపు వాటా స్థలంతో డి.ఆర్. సెంటర్ [illegible] ఆర్.సి.సి. నిర్మాణాలు. ఐటెం నెం.3(a): మిడిల్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, ఆస్తియందు దక్షిణంవైపు - షాపింగ్ ఏరియా, ఐటెం నెం.3 (b): మిడిల్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, ఆస్తియందు దక్షిణంవైపు - షాపింగ్ ఏరియా, ఐటెం నెం.3 (c): మిడిల్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, ఆస్తియందు కూర్పువైపు - షాపింగ్ ఏరియా. మొత్తం విస్తీర్ణం: ఐటెం నెంబరు 3(a) + 3(b) + 3(c) = 7298 చ॥అ॥ షాపింగ్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 487.52 అంకణములలో అవిభాజ్యపు వాటా 23.75 అంకణములు (11 + 9.60 + 3.15), ఉమ్మడి సౌకర్యాలు హక్కులతో సహా యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 409.50 లక్షలు	రూ. 41.00 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 20.05.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **www.canarabank.com** లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ **https://baanknet.com/eauction-psb** హెల్ప్‌డెస్క్: 7046512345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 05.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్
విజేత వీఎస్‌యూ

వెంకటాచలం: మండలంలోని కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఐదురోజులపాటు జరిగిన జాతీయ స్థాయి పురుషుల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ ముగిసింది. వీఎస్‌యూ జట్టు విజేతగా నిలిచింది. చివరి రోజైన గురువారం నాలుగు జట్ల మధ్య హోరాహోరీగా మ్యాచ్‌లు జరిగాయి. విక్రమ సింహపురి యూనివర్సిటీ అత్యుత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచింది. మహారాజా సూరజ్‌మాల్ బ్రిజ్ యూనివర్సిటీ (జైపూర్) ద్వితీయ స్థానంలో, కాలికట్ యూనివర్సిటీ (కేరళ) తృతీయ స్థానంలో, సంత్ గాడ్గే బాబా అమరావతి యూనివర్సిటీ (మహారాష్ట్ర) నాలుగో స్థానంలో వచ్చాయి. వారికి వీసీ అల్లం శ్రీనివాసరావు, ఇన్‌చార్జి


విజేత జట్టుతో వీసీ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు

రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ టోర్నమెంట్‌ను సమష్టి కృషితో విజయవంతం చేశామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు.

జెడ్పీలో కారుణ్య నియామకాలు


ఉత్తర్వులు అందజేసిన అరుణమ్మ

నెల్లూరు(పొగతోట): జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల కింద పలువురికి ఉద్యోగావకాశాలు కల్పించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో 76 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. 107 మందికి పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విద్యారమ, డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు, 4వ తరగతి ఉద్యోగులు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కె.భీమ్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మాబాషా, అధికారులు పాల్గొన్నారు.

పొగాకు వేలం పరిశీలన

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని గురువారం పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు వ్యయం బాగా పెరిగిందని, దానిని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రేడ్‌కు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యాపార ప్రతినిధులను కోరారు. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు సాగు విపరీతంగా పెరిగిందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి ఇచ్చిన దాని కన్నా చాలా ఎక్కువగా పండించారన్నారు. రైతులు బోర్డు అనుమతి ఇచ్చినంత వరకు పండించి మంచి ధరలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, రైతు సంఘం నాయకులు గాలి నరసప నాయుడు, మూలి వెంగయ్య, పొగాకు రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న చైర్మన్

ఏడు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభం


బస్సులను ప్రారంభిస్తున్న సురేష్‌రెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు రీజియన్ పరిధిలో ఏడు ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి గురువారం స్థానిక బస్టాండ్‌లో ప్రారంభించారు. ఆత్మకూరు – విజయవాడ, ఆత్మకూరు – కర్నూలు, కందుకూరు – శ్రీశైలం, కావలి – తిరుపతి, నెల్లూరు – శ్రీశైలం, రాపూరు – తిరుపతి, ఉదయగిరి – తిరుపతి బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఎం మురళీబాబు, డిపో మేనేజర్లు మురళీకృష్ణ, శివకేశవ్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

కామాక్షితాయి హుండీ
ఆదాయం రూ.19 లక్షలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని జొన్నవాడలో ఉన్న మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో గురువారం హుండీ కానుకల లెక్కింపు జరిగింది. మార్చి 23 నుంచి ఈనెల 8వ తేదీ వరకు హుండీల్లో వచ్చిన నగదు లెక్కించగా రూ.19 లక్షల ఆదాయం వచ్చిందని ఈఓ అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.


నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా


డ్రోన్ తీసిన చిత్రం

బిట్రగుంట: నేరాల నియంత్రణకు జీఆర్పీ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. సిగ్నల్ ట్యాంపరింగ్‌తో పాటు రైళ్లలో తిరుగుతూ ప్రయాణికుల బ్యాగ్‌లు, వస్తువులు అపహరించే ముఠాల ఆటకట్టించేందుకు అత్యాధునిక కెమెరాలు, డ్రోన్లతో నిఘా ముమ్మరం చేశారు. మహారాష్ట్రకు చెందిన కొన్ని గ్యాంగ్‌లు వేసవిలో రైళ్లలో చోరీలకు పాల్పడుతుంటాయి. ఇటీవల అల్లూరు రోడ్డు, పడుగుపాడు, శ్రీవెంకటేశ్వరపాళెం స్టేషన్ల పరిధిలో చోటుచేసుకున్న పలు ఘటన నేపథ్యంలో సీరియస్‌గా తీసుకున్న గుంతకల్ రైల్వే ఎస్పీ రాహుల్‌మీనా ప్రత్యేక చర్యలు చేపట్టారు. నిఘా కోసం డ్రోన్ల వినియోగానికి శ్రీకారం చుట్టారు. రైల్వే ఎస్పీ ఆదేశాల మేరకు నెల్లూరు జీఆర్పీ డీఎస్పీ మురళీధర్, సీఐ సుధాకర్‌లు కావలి, బిట్రగుంట, నెల్లూరు తదితర స్టేషన్లలో డ్రోన్లతో నిఘా ముమ్మరం చేశారు. రైల్వేలో నేరాల కట్టడికి డ్రోన్లను వినియోగించడం ఇదే ప్రథమం కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.80
సన్నవి : రూ.40
పండ్లు : రూ.25



అధికారులకు లంచం ఇస్తే చాలు

- గ్రావెల్ దందాను వెలుగులోకి తెచ్చిన ఫోన్ కాల్ రికార్డింగ్
- తహసీల్దార్ రూ.30 వేలు అడిగారంటూ వ్యాఖ్యలు


అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

సోమశిల: అధికార పార్టీ అయితే సరిపోదు.. అధికారులను ప్రసన్నం చేసుకుంటే గ్రావెల్ దందాను కొనసాగించవచ్చనే విషయం అక్రమంగా గ్రావెల్ తోలుతున్న ఓ వ్యక్తి ఫోన్ కాల్ రికార్డింగ్ ద్వారా వెలుగులోకి వచ్చింది. గ్రావెల్ తోలాలంటే తహసీల్దార్‌కు లంచం ఇస్తే వదిలేస్తుందంటూ తన స్నేహితుడితో చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఈ వ్యవహారం గ్రావెల్ మాఫియా, అధికారుల మధ్య ఉన్న సంబంధాలను బయటపెట్టింది. అనంతసాగరం మండలంలోని మంచాలపల్లి చెరువు కట్ట సమీపంలో ఉన్న కొండ ప్రాంతం నుంచి కొందరు ఎలాంటి అనుమతి లేకుండా రాత్రి వేళ్లలో జేసీబీలతో గ్రావెల్ తవ్వి ట్రాక్టర్లలో తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై గురువారం వెలుగులోకి వచ్చిన ఓ ఫోన్ కాల్ రికార్డింగ్ వైరలైంది. గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తి తన స్నేహితుడితో ఇలా మాట్లాడాడు. గతంలో ఎస్సైకు మామూళ్లు ఇచ్చి గ్రావెల్ తోలేవాడినని, ఇటీవల ఓ గ్రామ రెవెన్యూ అధికారి తనకు కొంత ఇవ్వాలని అడగడంతో ఇచ్చానన్నాడు. దందా విషయమై తహసీల్దార్‌కు సమాచారం అందడంతో ఆమె ఫోన్ చేసి లంచం ఇస్తావా లేదంటే కేసులు పెట్టాలా అని రూ.30 వేలు డిమాండ్ చేసినట్లు స్నేహితుడితో ఫోన్‌లో చెప్పాడు. తనకు ఏమీ మిగలకపోగా సొంత నిధులు ఖర్చవుతున్నాయంటూ అతను చెప్పిన మాటలు కలకలం రేపాయి.

కండలేరులో 44.760 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 44.760 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సత్యసాయి గంగ కాలువకు 850 క్యూసెక్కులు, వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్) :	127
లేయర్ (లైవ్) :	110
బ్రాయిలర్ చికెన్ :	230
బ్రాయిలర్ స్కిన్‌లెస్ :	254
లేయర్ చికెన్ :	187



సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

SRI VENKATESWARA EDUCATIONAL SOCIETY
North Rajupalem, Kodavaluru, SPSR Nellore,
Pin : 524 316, website : www.svcn.ac.in

WANTED STAFF
★ Applications are invited for the following position.

S.No.	Position	Department	Qualification
1	Assistant Professor	C.S.E E.C.E Physics, Chemistry, Mathematics, English	First class Post Graduate in their relevant discipline
2	Associate Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
3	Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
4	Accountant	Accounts	M.Com / MBA (Finance) and Tally with experience
5	Wardens (Boys/Girls)	Hostel	Degree with experienced persons
6	Security Guards	Administration	10th / Inter with experienced persons
7	Tele Callers	Administration	Degree with experienced persons
8	Receptionist	Administration	Degree with experienced persons

★ Salary will be commensurate with qualification and experience.
★ Send your resume along with scanned copies of certificates to email: careers@svcn.ac.in
★ Interview date will be intimated personally after verification
Administrative Officer

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE
■ 46 లక్షలకే 3 BHK Flat. 100% వాస్తు, 1550 Sft. ఫస్ట్ 3 కస్టమర్స్‌కు మాత్రమే అల్లిపురం రోడ్, వేమారెడ్డి నగర్, నెల్లూరు. సంప్ర : 92464 33376, 89198 76086 [V- 2797]

FOR SALE
■ ప్లాట్ నం. 198, 33.5 అంకణల స్థలం. ధనలక్ష్మీపురం సహాజా లే అవుట్‌లో అమ్మబడును. సెల్ : 9010403364 [HA-4735]

HOUSE FOR SALE
■ నెల్లూరు టౌన్, రంగనాయకుల పేట నందు మూడు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. రెడీ టు షిఫ్ట్. 1.6C. Cell: 8522884004 [HA-11446]

PLOT FOR SALE
■ Daily 170 EMI 60 Sqyds 2.5 Lakhs Near Hyd International Airport near Shadnagar & 100 Sq.yds 2 Lakhs Near Gajwel 8978181683 [SCA25003414]

TO-LET
■ నెల్లూరు హరనాథపురం 2వ వీధి, నాగసాయి మందిరం వీధిలో 2Bed Room House, గ్రౌండ్‌ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8095083977, 9849054028. [NA-6922]

SERVICES

ASTROLOGY
■ శ్రీ దుర్గాభవాని జ్యోతిష్యాలయము కుటుంబ, చదువు, పెళ్లి, ప్రేమ, భార్యాభర్తల మధ్య సమస్యలు, నాగదోషం ఎలాంటి సమస్యలు ఉన్నా చెప్పబడును. శ్రీదుర్గా హోటల్ ఎదురుగా, స్టోన్ హౌస్ పేట. 9704249338 [SCA-25003190]

BUSINESS OFFER
■ ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937 [HA-459]

WANTED
■ Wanted immediately Pre-Primary, Primary, High School Teachers & Pro. Vacancy : Nellore & Kavali. Contact : 91214 34996, 96181 52478. [NA-6924]

CHANGE OF NAME
I, SHAIK NAHEEMA (old name), Resident of 26/3/831, 7th Street, Teachers Colony, Jyothi Nagar, Vedayapalem, SPSR Nellore Dt, AP-524004. Hereby declare that I have changed my name as SHAIK NAIMA (New name) W/o. SHAIK IBRAHEEM. This Information is for all Concerned.

■ Wanted Teachers Nursery LKG, UKG. Salary : 7K to 10K, Address : Kids world day care center in Kovur. Ph : 7386820305. [NA-24112]

■ Wanted Female Telecallers Working in Nellore town. Qualification : Inter / Degree. for more details contact : 79938 30909. [NA-6927]

■ Wanted Experienced Primary School, Kindergarten Teachers (Ladies only) Must be Child-friendly, English Proficiency required. Itty Bitty School, Balaji Nagar, Nellore. ✆ 7660000903, 7660000901 [NA-053]

■ Wanted Teachers (1st to X, all subjects) / Office incharges / principal and wardens. contact immediately. or send resume through whats app. contact : Vidya Vihar School, Navalakula Gardens, 4th Mile, Mypadu Road. Ph : 9959191936. [NA-24111]

■ Wanted school primary Teachers,6th to 10th Teachers for all subjects. salary Negotiable Interview Date : May - 6, 7,8 Time:9:00 to 6:00pm.Nalanda olympiad school Venue: Co-operative colony,old sri sai junior college kavali. Contact No. : 9949849758 [SCA-25003307]

■ అంజనా ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. సంప్రదించండి: 89789 78936. [NA-24168]

■ RK గ్రాండ్ గెస్ట్ ఇన్ లో రిసెప్షనిస్ట్ మరియు రూమ్ బాయ్స్ కావలెను 30 సం॥ లోపు.సింహపురి హాస్పిటల్ వద్ద, నెల్లూరు - 8886103524. [SCA25003397]

■ KotakLife నందు Advisors,AgencyPartners కావలెను. A : 25 సం॥లు ఆపైన Qlf: Any Degree.గృహిణిలకు&రిటైర్డైనవారికిప్రాధాన్యత. Salary : 20,000/-. 94903 28129. [NA-24170]

■ అనుభవం కలిగిన అకౌంటెంట్ కమ్ సూపర్‌వైజర్ నెల్లూరు మిని బైపాస్ రోడ్డు, Opp. TDP Office, HPCL పెట్రోల్ బంకులో కా॥ జీ.15K,Qlf.డిగ్రీ. సంప్ర॥ 8919923469 [NA-24108]

■ విజన్ ఆటోమొబైల్స్ Ape ఆటో షోరూం నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్-5, టెలికాలర్స్-25 (లేడీస్), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 25 కావలెను. 77999 10118, 77999 10179. [NA-24110]

■ ప్రముఖ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పని చేయుటకు Telecaller and Sales Executives కావలెను. శాలరీ : 9500 - 15000 +అలవెన్స్. Ph: 7208770077, 8074877939 [NA-6919]

■ కన్సల్టెన్సీ కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999 [HA-538]

■ లేడీ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Qulf : DMLT / B.Sc. 2 సం॥ అనుభవం. లేడీ నర్సులు : Qulf : GNM / B.Sc. నర్సింగ్ ఆసక్తి కలవారు సంప్రదించండి. Dr. S. Andal Bhaskar, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Cell : 99088 54316, 0861-2328914. [NA-2837]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ Qlf : B.C.A / B.Tech, MCA / Any Degree. లేడీ ఫార్మసిస్ట్, Qlf : B. ఫార్మసీ / D. ఫార్మసీ, 1సం॥ అనుభవం. మా హాస్పిటల్‌కు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. Dr. S. ఆండాళ్ భాస్కర్, లక్ష్మీ ఫెర్టిలిటీ సెంటర్, S2 సినిమాహాల్స్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్ర॥ 99088 54316 [NA-2836]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.